



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## వైయస్ఆర్ కడప

శుక్రవారం 04 జూలై 2025

పేజీలు - 09




# బనకచర్లపై బాబు డ్రామా!

### ప్రజల్ని మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### సెక్యూరిటీ లేకుండా చంద్రబాబు బయటకు వెళ్ళితే ప్రజలు చొక్కా పట్టుకుంటారు

### వైయస్ఆర్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

### బాబూ ష్యూరిటీ-మోసం గ్యారంటీపై వైసీపీ సన్నాహక సమావేశం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రజల్ని మోసం చేసి సుపరిపాలన అనే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వైయస్ఆర్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం ఏడాది పాలనలో అక్రమ కేసులు పెట్టడంపైన మాత్రమే దృష్టి పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు చంద్రబాబుకు అధికారం కట్టబెట్టారని, ఆయన సెక్యూరిటీ లేకుండా వెళ్తే కాలర్ పట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ అనే కార్యక్రమంపై గురువారం వైయస్ఆర్ కడప జిల్లా కేంద్రమైన కడప నూతన కార్యాలయంలో వైయస్ఆర్‌సీపీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ ..మిగతా 2పేజీలో

# కార్పొరేట్ జోరు..!

## అరికడదాం..

### మన పిల్లలకు ఉన్నత విద్య అందిద్దాం

### అక్షరం ఓ ఆయుధం...

### ఇదే మన పిల్లల భవిష్యత్.. భవితవ్యం

### కళ్ళు తెరవాల్సింది ప్రభుత్వాలు కాదు

### విద్యార్థి తల్లిదండ్రులని మరిచిపోవద్దు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :**
(ఓ పెద్దలు చెప్పే పాత సామెత గుర్తుకొస్తుంది "చదువు చెట్టు కింద కూర్చొని చదివిన వస్తుంది") రాష్ట్రంలో 41,628 పాఠశాలలున్నాయి. వీటిలో 2023-24 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య: 45.53 లక్షలు (సుమారు 52% మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నారు, ఇందులో ప్రైవేటు పాఠశాలలు 11, 454. వీటిలో ఒకటి నుంచి పదోతరగతి వరకు 34, 92,886 మంది ఉంటే ఏ అనుమతులు లేకుండా సందు గొందుల్లో విద్య వ్యాపార అంగళ్లు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యా ర్థులు 3,55,254 మంది ఉన్నారు. నర్సరీ నుంచి పదోతరగతి వరకు 38,48, 140 మంది ఉన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యా సంస్థల్లోని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను



2లో

### నిర్దేశించిన లక్ష్యాల

# సాధనకు కృషి



2లో

### ఉగ్రవాదుల భార్యలు కడప సెంట్రల్

# జైలుకు తరలింపు

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

రాయచోటి పట్టణంలో తప్పుడు పేర్లతో ఆశ్రయం పొందుతున్న (అబూ బకర్ సిద్ధిక్ - అమానుల్లా పేరుతో, మహమ్మద్ అలీ - మంసూర్ పేరుతో) భార్యలను అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలింపుకు తరలించారు. రాయచోటిలోని కొత్తపల్లి, మహబూబ్ బాషా వీధిలో ఉన్న నిందితుల ఇళ్లను చట్టపరమైన విధానాల ప్రకారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, నిందితుల భార్యలు అయిన సైరా భాను (అబూ బకర్ సిద్ధిక్ భార్య) మరియు షేక్ షమీం (మహమ్మద్ అలీ భార్యలు) పోలీసులపై ప్రతిఘటన చేశారు. మహిళా పోలీసులపై దాడికి యత్నించారు. పోలీసులు శ్రమించి ఇంటిని తనిఖీ చేసి భారీ స్థాయిలో విస్ఫోటక సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేయబడ్డాయి. దీంతో సైరా భాను, షమీం లను పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం, మహిళా పోలీసులపై దాడికి ప్రయత్నించినందుకు అరెస్ట్ చేసి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్‌కి పంపారు. వీరికి నిందితుల ఉగ్రచర్యలపై ఎంత సంబంధముందో అనే దానిపై దర్యాప్తు కొనసాగుతుంది.

### అక్రమంగా ఇసుక

# తరలింపు

3లో

### సూపర్ సిక్స్‌లో ఏ పథకం పూర్తి స్థాయిలో అమలు చేశారు

వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

5లో

# మిద్దెల గ్రామంలోని హరిజనవాడ పాఠశాలను తొలగించడం సరైన విధానం కాదు...

## కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

బద్వేల్, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం మిద్దెల గ్రామం లోని హరిజన పాఠశాలను తొలగించిన విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి గురువారం పాఠశాలనుసందర్శించారు. ఆమరాగ తెలుసుకున్న ప్రజలు హరిజనవాడలోని పాఠశాలను తొలగించడం పట్ల విద్యార్థులు విద్యకు దూరమై ఇబ్బందులకు గురవుతారని ఆమెకు గ్రామంలోని ప్రజలు ఏమైనా ఇబ్బందులకు గురవుతున్నారా అనివారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయతో పాఠశాల తరలింపువిషయం అడిగి తెలుసుకున్నారు. హరిజనవాడ పాఠశాల నందు మూడు నాలుగు ఐదు తరగతిల విద్యార్థులను నరసాపురం మూలపల్లి పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించే విధంగా ఉన్నత అధికారులు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఉన్నపలంగా అధికారులు దళితవిద్యార్థులు అనే నెపంతోమిద్దెల గ్రామంలోని దళితవాడలో గల ఎంపీపీ పాఠశాల నుండి మూడు నాలుగు ఐదు తరగతులు గల విద్యార్థులను అక్కడి నుండి నరసాపురం మూలపల్లె పాఠశాలలకు తరలించడంలో అంతర్వేమిటి అని ఆమె ప్రశ్నించారు.దళితవాడలో పాఠశాల తొలగిస్తే అక్కడ పేద ప్రజలు చాలా ఇబ్బందు లకు విద్యార్థులు విద్యాక దూరమై అచ్చరాశ్యత కోల్పోతరన్నారు. ఈ విషయంపై పాఠశాల లభించకుండా




ప్రజల పక్షాన నిలబడి ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను కలసి పాఠశాల సమస్య తెలియపరచి ఒకటి నుంచి ఐదు వరకు తరగతులు దళితవాడలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి విన్నవిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష , రఫీ , అస్లాం,మరియు గ్రామ దళితులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలి

## జిల్లా కార్యదర్శి గాలిచంద్ర



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై, జిల్లా సమగ్ర అభివృద్ధి సాధన లక్ష్యంగా జులై 21 నుంచి 23 వరకు జరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా కార్యదర్శి గాలిచంద్ర అన్నారు. గురువారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ పార్టీ ఆవిర్భావించి, డిసెంబర్ 26, 2025 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల ద్వారా ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. విభజన హామీలు, వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు కర్మాగారం, బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేష్కుమార్ ట్రిబ్యునల్, కృష్ణా జలాలపై పునః సమీక్ష తదితర అంశాలపై ఆందోళన సాగిస్తున్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీల పట్ల సంఘ్ పరివార్ చేస్తున్న సామాజిక మాధ్యమ దాడులను ఖండిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే అర్ధాంతరంగా ఆగిపోయిన పలు అభివృద్ధి పనులు పూర్తి చేసేలా ఉద్యమం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం, ప్రాంతీయ కార్యదర్శి వెంకట రాములు, సహాయ కార్యదర్శి బ్రహ్మం, అంజన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేయడానికి కృషి చేయాలి

## ఎన్టీఆర్ యునివర్సిటీ సభ్యులకు సూచించిన గవర్నర్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి వైస్ ఛాన్సలర్ తో కలిసి గురువారం మర్యాద పూర్వకంగా రాజ్ భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ని కలిశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై గవర్నర్‌తో చర్చించారు. దానికి గవర్నర్ సానుకూలంగా స్పందించడంతో పాటు నూతనంగా ఎన్నికైన పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేయడానికి కృషి చేయాలన్నారు.

# అక్రమంగా ఇసుక తరలింపు

## రెవిన్యూ పోలీసుల అదుపులో - 13 ట్రాక్టర్లు



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంచన్న గారిపల్లె సమీపంలోని పెన్నానది నుండి అక్రమ ఇసుక తరలిస్తున్న 13 ట్రాక్టర్లను పట్టుకున్న రెవెన్యూ పోలీస్ సిబ్బంది, వివరాల్లోకెళ్తే గురువారం పెన్నానది నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అధికారులకు వచ్చిన సమాచారం మేరకు రెవిన్యూ సిబ్బంది పోలీసులు కలిసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు, అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని రెవెన్యూ పోలీస్ సిబ్బంది హెచ్చరించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు సుందరయ్య కాలనీ, త్యాగరాజ్యా కాలనీలలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి గురువారం పర్యటించారు. వార్డులోనిఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించుకుంటూ అందించబోయే పథకాల గురించి చెబుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి సంక్షేమం దిశగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు గారు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషిచేసే చంద్రబాబుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోసన్న బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, సింగ సాని బుజ్జి, జహంగీర్ భాష,రైస్ మిల్ ప్రసాద్, మస్తాన్ బాబు,జీవీ సుబ్బారెడ్డి, యానాద రెడ్డి, మిత్తి కాయల రమణ, లకిడి విజయ్, శివయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంతృప్త స్థాయిలో ప్రజాస్పందనలు ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల నుండి స్పందన సానుకూలంగా, సంతృప్త స్థాయి పెరిగేలా.. ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల జిల్లా అధికారులకు సూచించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు.. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రజాభిప్రాయ సేకరణ పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఇంటి నుంచి చెత్తను తొలగించడం, గంజాయి మాదకద్రవ్యాల నిరోధం, డ్వాక్రా మహిళలకు జీవనోపాదులు కల్పించే అంశాలతో పాటు మహిళలపై వేధింపులు, దాడులు అరికట్టడం వంటి పలు అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వ సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరించకూడదని, ప్రజల కోసమే ప్రభుత్వ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నామనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటపతి, సీపీవో హజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరుసల పద్ధతి వరి సాగుతో అధిక లాభాలు

## మాస్టర్ ట్రైనర్ అన్నపూర్ణ



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంలో వరుసల పద్ధతి ద్వారా వరి సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చునని ఏపీసీఎన్ఎఫ్ మాస్టర్ ట్రైనర్ అన్నపూర్ణ అన్నారు. మండలంలోని బయనపల్లి పంచాయతీలో రైతు మురళీ కృష్ణారెడ్డి 13 ఎకరాల్లో వరుస పద్ధతి ద్వారా వరి సాగు చేసిన వ్యవసాయ పొలాన్ని ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరుస పద్ధతిలో సాగు చేయడం వలన మొక్కలకు కావలసిన గాలి వెలుతురు సౌలభ్యంగా అందడంతో పిలకలు అధిక సంఖ్యలో వస్తాయని రైతులకు పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువగా వస్తుందన్నారు.వరికి ప్రధానంగా కొసలు త్రుంచి బీజామృతంతో నారు శుద్ధి చేసి నాటడం జరిగిందని వీటి వలన వరి నారు కొసలో పురుగు గ్రుడ్డు ఉన్న నివారణ జరుగి వేరు నుండి సంక్రమించే తెగుళ్లు రాకుండా మొక్క ఆరోగ్యంగా పెరుగుతుందని వరిలో ఘన జీవామృతం,ద్రవ జీవామృతం స్ప్రే చేసుకోవాలి వీటి వలన మొక్క ఆరోగ్యంగా పెరిగి పురుగులు తెగుళ్లు అదుపుచేస్తాయని మాస్టర్ ట్రైనర్ అన్నపూర్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి,యూనిట్ ఇన్చార్జి వెంకటయ్య,ఐసీఅర్పీ సాలెమ్మ, రైతులు పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రం సేవలను వినియోగించుకోండి

## ఎంపీడీవో

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని 1వ గ్రామ సచివాలయములో గురువారం నుండి ఆధార్ నమోదు కేంద్రము పునః ప్రారంభించినట్లు ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు తెలిపారు.ఈ ఆధార్ కేంద్రంలో 0-5 సంవత్సరాల వారికి కొత్త ఆధార్ కార్డు,ఆధార్ కార్డు నందు చిరునామా,ఫోటో మార్పు, ఫోన్ నెంబరు లింక్,వేలిముద్రలు అప్డేట్ వంటి మొదలగు సర్వీస్ లు చేయబడుతాయని.కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# వాలిన విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం

## ప్రమాదంతోనే స్పందిస్తారా
## పాఠశాల వద్ద పొంచి ఉన్న ప్రమాదం
## నిద్ర వ్యవస్థలో విద్యుత్ శాఖ అధికారులు
## భయం భయంతో విద్యార్థులు
## కొరవడిన విద్యుత్ శాఖ పర్యవేక్షణ




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వాలిపోయాయి. ప్రమాదకరంగా ఉన్న స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. మండల పరిధిలోని తోళ్ళగంగనపల్లి ప్రభుత్వ పాఠశాల దగ్గరలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం ఉంది. విద్యుత్ స్తంభం వద్ద పాఠశాల ఉంది. ఎప్పుడు స్తంభం పడుతుందో అని విద్యార్థులు, గ్రామ ప్రజలు భయాందోళనలో ఉన్నారు. విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయాలని, ప్రమాదాలు లేకుండా చూడాలని మండల స్థాయి అధికారులను ఆదేశిస్తున్న క్షేత్రస్థాయిలో అధికారులు పనితీరు ప్రశ్నార్థకంగా ఉండి. గత నాలుగు నెలలుగా సమస్యను విద్యుత్ శాఖ అధికారులకు తెలిపిన చలనం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామంలో విద్యుత్ ద్వారా ప్రాణాలు పోతే గాని స్పందించరా అంటూ ఎవరికి ప్రాణాపాయం జరగకూడదని గత నాలుగు నెలలుగా విద్యుత్ అధికారులకు తెలుపుతున్న అసలు సున్నించడం లేదన్నారు, మండల విద్యుత్ ఏఈకి ఫిబ్రవరి నెల నుంచి చెబుతున్నప్పటికీ ఆర్డర్ పెట్టాము రావాలి కదా అని చెబుతున్నారు, గ్రామంలో చూస్తే ప్రాణంతో చెలగాటమాడుతున్నట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, అసలే ప్రస్తుతం గాలికాలం కావడంతో ఎక్కువ గాలి వీచే అవకాశాలు





ఉన్నాయి. ఇప్పటికైనా విద్యుత్ శాఖ మండలాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించక పోవడంతోనే సమస్యలు ఉన్నాయి. ప్రాణాలు పోతే గాని అధికారులు స్పందించరేమో అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రారంభమైన మొహరం వేడుకలు

### వేడుకగా బాబా ఫక్రుద్దీన్ పీరు ఊరేగింపు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** మొహరం వేడుకల్లో భాగంగా టంగుటూరు గ్రామంలో గురువారం రాత్రి చిన్న సర్గేత్‌ను వేడుకగా నిర్వహించారు గ్రామంలోని పీర్ల చావిడి వద్ద బాబా ఫక్రుద్దీన్ స్వామి పీరును పూలతో ప్రత్యేకంగా అలంకరించారు అనంతరం తప్పెట్లుమేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు పెద్ద ఎత్తున మహిళలు గ్రామ ప్రజలు ఈ వేడుకలలో పాల్గొన్నారు. గ్రామంలోని ఊరిగౌనిఅవతల ఉన్న గ్రామ చావిడి వరకు గ్రామోత్సవం నిర్వహించారు గ్రామ ప్రజలు బాబా ఫక్రుద్దీన్ స్వామి పీరును దర్శించుకుని ఫతేహ నిర్వహించారు ఆదివారం మొహరం పండుగ రోజు పెద్ద ఎత్తున ఈ గ్రామంలో బాబా ఫక్రుద్దీన్ స్వామి పీరు తోపాటు చిన్న పీర్లను అత్యంత వైభవంగాఊరేగింపు నిర్వహిస్తారు.

# ఇంట్లో చోరీ 22 తులాల బంగారం 10వేల డబ్బు అపహారణ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు టౌన్ సర్వాయపల్లి రోడ్డులో గురువారం చోరీ జరిగింది. ఈ చోరిలో మూలపాక జంఘంరెడ్డి చిన్న సుబ్బారెడ్డి ఇంట్లో 22తులాల బంగారం,10వేల నగదు చోరీ ఎత్తుకెల్లారని అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి తెలిపారు. చిన్న సుబ్బారెడ్డి తన పొలంలో పని ముగించుకొని ఇంటికి రాగానే ఇంట్లో ఉన్న వస్తువులు చిందర వందరగా ఉండటం చూసి లోపల బీరవ తలుపులు పగలకొట్టి డబ్బు, నగలు తీసుకెళ్లినట్లు పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి తెలిపారు.

# నేడు ఉచితంగా డయాలసిస్, ఫిజియోథెరపీ

### డాక్టర్ రెమిడీస్ హెూప్ ఫౌండేషన్ వారి సేవలు..

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో డాక్టర్ రెమిడీస్ హెూప్ ఫౌండేషన్ వారు ఉచితంగా డయాలసిస్ మరియు ఫిజియోథెరపీ సేవలు నేడు శుక్రవారం అందిస్తున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు, వారు ఇచ్చిన సమాచారం ఆరోగ్యం బాగాలేక ఆర్థికంగా సమస్యలు ఉన్నవారు డయాలసిస్ ప్రాబ్లం ఉన్నవారికి వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా అన్ని రకముల సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు, ప్రముఖ డాక్టర్ నెఫ్రాలాజిస్ట్ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో ఆపరేషన్ మేనేజర్ విజయ్ కుమార్, సీనియర్ టెక్నీషియన్ సంపత్ కుమార్, జూనియర్ టెక్నీషియన్ సుబ్రహ్మణ్యం, స్టాఫ్ నర్స్ ఈశ్వరమ్మ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు, ప్రతి ఒక్కరూ ఈ సర్వీస్ ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు..

# శంఖవరంలో సుపరిపాలనలో తొలి అడుగు



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడుమండలం శంకవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గురించి బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో జనసేన బీజేపీలు కూటమిగా ఏర్పడి గత సార్వత్రిక ఎన్నికలలో అధికారంలోకి వచ్చి ఇచ్చిన పథకాలలో దాదాపు 80% అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం ద్వారా పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అధిష్టానం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందన్నారు అధికారంలోకి రాగానే గత ఏప్రిల్ నుంచి మూడు నెలల పాటు పెండింగ్లో ఉన్న పెన్షన్ ఒకే సారీ ఇప్పించిన ఘనత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు కె దక్కుతుందన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం పథకమైన జలసిరిలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో కుళాయి ద్వారా నిరందించే కార్యక్రమాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గుర్తు చేశారు అలాగే పెన్షన్లు ఉచితంగా మహిళలకు మూడు సిలిండర్లు దీపం టు పథకంలో భాగంగా అందజేసిన విషయాన్ని ప్రజలకు తెలిపారు అలాగే సూపర్ సిక్స్ హామీలలో భాగంగా డీఎస్సీ ద్వారా దాదాపు 17 పోస్టులు భర్తీ చేయడానికి చర్యలు అలాగే తల్లికి వందనం పథకం ద్వారా పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లుల ఖాతాలలో నిధులు జమ చేసిన ఘనత్త ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని కొనియాడారు అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జరోసన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు ఉప మండల అధ్యక్షుడు పట్టాభి రెడ్డి బద్వేల్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు, ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి రంగారెడ్డి లింగారెడ్డి పల్లె మాజీ సర్పంచి బాల వెంకటరెడ్డి మస్తాన్ మామిళ్లపల్లె మల్లికార్జున రెడ్డితెల్లపాడు రోసి రెడ్డి రామాపురం రసూల్ వీరారెడ్డి మామిళ్లపల్లె డీలర్ భద్రయ్య కలసపాడు యువ నాయకుడు బుషికే శ్రావణ్ కుమార్ రెడ్డి పెండ్లిమర్రి కొండా లక్ష్మారెడ్డి ముత్తుముల చంద్రశేఖర్ రెడ్డి వెంకటరామిరెడ్డి పుల్లారెడ్డి పల్లె పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి వెంకట్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించండి

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని రామాపురం గ్రామపంచాయతీలో ఉన్న త్రాగినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కే. విజయమ్మ అన్నారు. గురువారం మండలంలోని శంఖవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో, ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రామాపురం గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు రసూల్ , మరియు వీరారెడ్డి, ప్రజలు వచ్చి గ్రామంలో మోటార్ కాలిపోయి వారం రోజులైనా, సర్పంచ్ కానీ, సచివాలయ సిబ్బంది కానీ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ కానీ పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ దృష్టికి తీసుకుపోగా వెంటనే ఆమె స్పందించి ,రేపటి లోపు త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనియెడల జిల్లా కలెక్టర్ తో మాట్లాడాల్సి వస్తుందని, మీరు ప్రజా సమస్యల కోసం ఉన్నారా సర్పంచులు చెప్తే వారిపని చేసేందుకు ఉన్నారా, అసలు పంచాయతీ గ్రాంటు ఏం చేస్తున్నారు? ఒకపక్క పారిశుధ్యం పైన కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆమె అధికారులను దండించారు. ఈ కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రసూలు, జయరాం రెడ్డి, వీరారెడ్డి, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేను భూ అక్రమాలకు పాల్పడలేదు

### ఎగువ రామాపురం వైసిపి నాయకుడు బోడెద్దుల బాల అంకిరెడ్డి(బాలుడు)



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో ఎక్కడ కూడా భూ అక్రమాలకు పాల్పడలేదని ఎగువ రామాపురం వైసీపీ నాయకుడు బోడెద్దుల బాల అంకిరెడ్డి తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో కొందరు చేసిన ఆరోపణలపై ఆయన స్పందించారు. తన 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏ రోజు భూఅక్రమాలకు పాల్పడలేదన్నారు. తనకు గాని, తన భార్యకు గాని నా కుటుంబ సభ్యులకి గాని ఎక్కడ కూడా సెంటు భూమి లేదన్నారు. ఉన్నటువంటి అరకొర భూములను కూడా తాము ఆర్థిక ఇబ్బందుల వల్ల ఎప్పుడో అమ్ముకున్నామన్నారు. తనకు కలసపాడులో ఉన్నటువంటి ఇంటిని కూడా అమ్ముకున్నానని, తన ఆస్తి ఎగువరామాపురం పంచాయతీ ప్రజలేనన్నారు. తనకు ఎక్కడే గాని ఇంటి స్థలాలు గాని, భూములు గాని, ఇండ్లు కానీ లేవన్నారు. తనపై ఆరోపణలు చేసిన వ్యక్తులు నిజాయితీగా ముందుకు వచ్చి వాళ్ళ ఆధీనంలో ఉన్న భూమి పేదలకు పంచితే తాను సంతోషిస్తానన్నారు. ఎగువ రామాపురం పంచాయతీలో రెండు ఎకరాలు కూడా భూమిలేని పేదలు చాలామంది ఉన్నారని, పెద్ద భూములు మొత్తంలో ఆక్రమించిన కబ్జాదారులు వాళ్ళ భూమిని ప్రజలకు పంచితే వారికి కూడా మంచి పేరు వస్తుందన్నారు..

# సాయినాధునికి ప్రత్యేక పూజలు... అన్నదాన కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్‌లో ఏ పథకం పూర్తి స్థాయిలో అమలు చేశారు

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో సూపర్ సిక్స్ లో ఏ పథకం పూర్తి స్థాయిలో అమలు చేశారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలతో పాటు మరిన్ని అలవి గాని హామీల నిచ్చి అబద్దాలతో గద్దె నెక్కిందని విమర్శించారు. ఒక ఫించన్ల పెంపు తప్పా మరే పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, వారికి అనుమానం వుంటే క్షేత్ర స్థాయిలో విచారించుకోవాలని సూచించారు. తల్లికి వందనం 15,000 చెప్పి 13,000 ఇచ్చారని, ఇవ్వాల్సిన వారికన్నా తక్కువ మంది లబ్ధిదారులకు అందజేశారని, 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల మొత్తం సరిగ్గా లబ్ధిదారుల ఖాతాలలో జమ కావడం లేదని తెలిపారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ, మహిళలలకు ఉచిత బస్సు అసలు మొదలు కాకుండానే ఎలా ప్రజలకు చేశామని చెబుతారని ప్రశ్నించారు. ఇక ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి అసలు అమలయ్యేది లేనిది ప్రశ్నార్థకమే అన్నారు. వీటికి తోడు కరెంట్ బిల్లులు తగ్గిస్తామని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పి అటకెక్కిం చారని దుయ్యబట్టారు. హామీల అమలుకు బాండ్ రాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీటికి సమాధానం చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు 5 సంవత్సరాలకు అమలు చేయని పక్షంలో తాను ప్రశ్నిస్తూనే వుంటా అన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల హామీ నెరవేర్చని పక్షంలో తానే ఇస్తానని స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో కూటమి నాయకులు చేసే ప్రచారం చంద్రబాబు రాజకీయ జీవితానికి చివరి అడుగులని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, పట్టణ వైసిపి అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రాగుల శాంతి, మన్నె సత్యం, సుబ్బారెడ్డి, అనిల్, జిల్లా వైసిపి ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు గోటూరు వెంకటేష్, నాయకులు భీమునిపల్లె నాగరాజు, గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక నిర్మాణలు చేపడితే చట్టపరమైన చర్యలు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** కడప ముద్దనూరు వయా ఎర్రగుంట్ల మీదుగా నేషనల్ హైవే రోడ్డుకు సంబంధించి వేసిన పిగ్ మార్కింగ్ పరిధిలో తాత్కాలికగా నిర్మాణ పనులు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబు నేషనల్ హైవే విశ్వనాథ్ తెలియజేశారు గురువారం ఎర్రగుంట్ల తాహసిల్దార్ కార్యాలయంలో జాతీయ రహదారి భూ సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ జాతీయ నాలుగు లైన్ల రహదారికి ముద్దనూరు నుంచి కడప వరకు సుమారు 380 ఎకరాలు భూమి పోతుందన్నారు. ఇందులో ఎర్రగుంట్ల మండల పరిధిలో 195 ఎకరాలు భూమి పోతుందని తెలియజేశారు. ఇప్పటికే నేషనల్ హైవే పనులకు సంబంధించి భూ కేటాయింపు పరిధిలో పెగ్ మార్కింగ్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు వేశారన్నారు. ఈ పెగ్ మార్కింగ్ పరిధిలో కొందరు అక్రమంగా అనధికారికంగా అధిక నష్టపరిహారం కోసం ఆశపడి తాత్కాలిక నిర్మాణ పనులు చేస్తున్నారన్నారు. ఇది ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకత అన్నారు. పెగ్ మార్కింగ్ వేసే సమయంలో గూగుల్ ఫోటోలు అక్కడి లొకేషన్ ఫోటోలు అన్ని ఆధారాలు సేకరించామన్నారు. ఇప్పుడు ప్రజలు అత్యాశపడి అనధికారకంగా అనుమతి లేకుండా అక్రమంగా తాత్కాలికంగా నిర్మాణ పనులు చేస్తున్నారని వారు గుర్తించామన్నారు. ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామన్నారు. పెగ్ మార్కింగ్ వేసే చోటు అనధికారకంగా నిర్మాణాలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదన్నారు . ప్రజలు ఇలా చేస్తే ప్రాజెక్టుకే ముప్పు వస్తుందనీ అన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి నేషనల్ హైవే నిర్మాణ పనులకు అడ్డంకులు లేకుండా చూడాలని వారు కోరారు. అతి త్వరలోనే నేషనల్ హైవే అథారిటీ అధికారులు జిల్లా స్థాయి అధికారులు సంప్రదించి నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. అప్పటివరకు భూ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ జాతీయ రహదారి నిర్మాణానికి భూమి కోల్పోయిన నిజమైన భూ నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందన్నారు . అక్రమంగా అనధికారికంగా తాత్కాలికంగా నిర్మించిన నిర్మాణాలకు ఎలాంటి నష్ట పరిహారము ఇవ్వదన్నారు. దీన్ని ప్రజలు గమనించాలని వారు కోరారు. ఎర్రగుంట్ల చిలమకూరు ప్రాంతాలలో బైపాస్ రోడ్డు కూడా వస్తుందన్నారు .

# ప్రజా దర్బార్ నిర్వహించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల మేజర్ న్యూస్** పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) గురువారం పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వారి వారి సమస్యలపై బీటెక్ రవి కి అర్జీలు అందించి సమస్యలు తెలియజేశారు. ప్రజా సమస్యలపై స్పందించిన బీటెక్ రవి తప్పకుండా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్‌లో సింహాద్రి పురం మండలం గురిజాల గ్రామానికి చెందిన వెంకటరమణకు వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వచ్చిన %ూాజ%ను అందజేసిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి అందజేశారు. కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ విద్యాశాఖ అధికారి




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను గురువారం డిప్యూటీ విద్యాశాఖ అధికారి మీనాక్షి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామానుజన్ రెడ్డి, మండల విద్యాధికారి శివప్రసాదులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాపరంగా అందిస్తున్న పథకాలు విద్యార్థులకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అలాగే విద్యా సంవత్సరం ప్రారంభం కానీ ప్రభుత్వం నుంచి వచ్చే విద్యా సామాగ్రి విద్యార్థులకు అందుతున్నాయో లేదా పంపిణీ చేశారా లేదా అనే దానిపై అడిగి తెలుసుకున్నారు అలాగే . పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ పై కూడా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు ఆమె సూచించారు

# సుపరిపాలనపై వైకాపా, టీడీపీలకు అర్థం తెలియదు

## సుపరిపాలనకు చిరునామా కాంగ్రెస్



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీలకు సుపరి పాలనపై అర్థం తెలియదని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలు, కార్యక్రమాల పేర్లు మార్చి కొనసాగించడం తప్ప ఆ పార్టీలు చేసిందేమి లేదన్నారు. సుపరిపాలనకు చిరునామా కాంగ్రెస్ అని, కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలను వివరిం చారు. ఆయా వర్గాలకు రిజర్వేషన్లు, దారిద్ర్య నిర్మూలనకు 20 సూత్రాల కార్యక్రమం, పంట రుణాలు, బీమా, ఇన్పుట్ సబ్సిడీ, రుణాల మాఫీ, ఉచిత విద్యుత్, పావలా, సున్నా వడ్డీ రుణాలు, సాగు నీటి ప్రాజెక్టులు వాటిని కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. ఎద్దు ఈడు స్తా ఉంటే పిడుదు వగిరించినట్లు వైకాపా, టీడీపీలు ఫోజులు కొడుతున్నట్లు ఎద్దేవా చేశారు.

# దొరసానిపల్లె లో 2వ రోజు సుపరిపాలనలో తొలి అడుగు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ఆదేశానుసారం దొరసానిపల్లెలో గురువారం సుపరిపాలనకు తోలిగడుగు కార్యక్రమం నిర్వహించి, ఈ ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం అభివృద్ధితోపాటు అమలు చెయ్యబోయే అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి ప్రజలకు టిడిపి నాయకులు వివరించారు. కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జి మాడం సుధా కర్ రెడ్డిసారెడ్డి రఘునాథరెడ్డి రబ్బా శ్రీరాములు గంగాధర్ అగస్తా వెంకటేశు పెద్ద జమ్మయ్య పుల్లయ్య బ్రహ్మయ్య సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# పంటల బీమా విడుదల చేయాలి

## వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఖరీఫ్, రబీ పంటలకు సంబంధించి బీమా విడుదల చేయాలని వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి డిమాండ్ చేశారు. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ, పత్తి, కంది, మినుము రైతులు పంటలు వేశారన్నారు. దాదాపు ఎకరాకు రూ. 30 వేలు పెట్టుబడి ఖర్చు వచ్చిందని, వర్షాలు లేని కారణంగా పంటలు ఎండిపోయి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందన్నారు. అలాగే రబీ సీజన్ లో ఆశించిన పంటలకు దిగుబడులు రాక పోవడంతో పూర్తిగా నష్ట పోయారన్నారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్, రైతులపై భారం పడకుండా బీమా ని ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా, అన్నదాత సుఖీభవ ఇంతవరకు రైతులకు అందజేయ లేదన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్న రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, ఇప్పటికైనా అన్నదాత సుఖీభవ, పంటల బీమా ను విడుదల చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

# కొండాయపల్లిలోని శిశు గృహము తనిఖీ




**కడప - మేజర్ న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాను సారంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్ డాక్టర్ సి.యామిని సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ సెక్రటరీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ గురువారం కడప నగరం కొండాయ పల్లిలో ఉన్న శిశు గృహమును విజిట్ చేయడం జరిగినది. శిశు గృహములో ఉన్న పిల్లల వివరాలను, వారికి అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య విషయాల పట్ల ఎప్పటి కప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్‌హెల్ప్‌లైన్ నెంబర్ 1098 మొదటి అంశాలను వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారికి సంప్రదించ వచ్చును అన్నారు. కార్యక్రమంలో శిశు గృహము మేనేజర్, సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత అవసరం





**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్** ప్రతి విద్యార్థి పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా జీవనం సాగిస్తారని మెడికల్ ఆఫీసర్ ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ఆయుష్మాన్‌ఆరోగ్య పరిధిలోని బద్వేల్ మండలం రాజుపాలెం ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొని, రాష్ట్రీయ బాలుర సురక్ష కార్యక్రమం కింద ప్రతివిద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి ఆరోగ్యం అలవాట్లను గురించి పోషకాహారం గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి చేతుల శుభ్రతను గురించి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొని ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు బరువు, ఎత్తు, రక్త పరీక్షలు నిర్వహించడమైనది. అనంతరం హెల్త్ అసిస్టెంట్ వి. జనార్ధన్ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ సందర్భంగా లార్వాపై ఇంటింటి సర్వే చేసి లార్వా ఉన్నచోట అబౌట్ చల్లడం జరిగింది. జ్వరాలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి పోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతగా ఉంచుకొని దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైనటువంటి డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యా,మెదడువాపు వ్యాధులను నివారించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొనడమైనది. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి దోమలు నివారణ చేయించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనున్నదని పేర్కొన్నది. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి నివారణ కోసము ప్రతి ఒక్కరూ మూడు వారాల జ్వరము, దగ్గు, గళ్ళలో రక్త చారలు ఉన్నట్లయితే వెంటనే గళ్ళ పరీక్ష ఎక్స్రే పరీక్షలు చేపించుకొని క్షయ వ్యాధి నివారణకు తోడ్పడుతారని హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య కె. వెంకటమ్మ హెల్త్ సూపర్వైజర్ హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్ రావు, సూపర్వైజర్ నరసింహ ప్రసాద్, సి హెచ్ ఓ రాధా, హెడ్మాస్టర్ ఎల్లారెడ్డి, విజయ్ కుమారులు పాల్గొన్నారు.

# సత్యాన్ని ప్రకటించిన తోమా సేవలు మరువలేనిది

## పాస్టర్ పి.మహేష్



**కడప టౌన్ మేజర్ న్యూస్:** నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీ నందు న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పి.మహేష్ సిస్టర్ శాంతమ్మల ఆధ్వర్యంలో భారతీయ క్రైస్తవ దినోత్సవం సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుడగజంగం జిల్లా నాయకులు దూపం. రాజు, డి.శ్రీరాములు హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ క్రీస్తు శిష్యులలో ఒకరైన తొమా క్రీస్తు శకం 52 లో క్రీస్తు బోధనలు వివరించడానికి భారతదేశంలో మొదటి సేవకుడిగా వచ్చి ఎంతో మంది చెడు వ్యాసనలతో ఉండేవారిని మంచి మార్గంలో నడిపించి అన్ని వర్గాల ప్రజలకు ఆత్మీయత పంచిపెట్టి క్రీ.శ. 72 లో తమిళనాడు లోని చెన్నై సమీపంలో మైలాపూర్ సెయింట్ థామస్ మౌస్ దగ్గర హత సాక్షిగా మరణించాడని అన్నారు. ముఖ్యంగా మన దేశంలో, మన రాష్ట్రంలో ఇప్పటికీ కూడా చర్చిలపై, దైవ సేవకులపై, క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని వాటిని నివారించి మత సామరస్యతను కాపాడుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రార్ధన మందిరాలకు, పాస్టర్లకు భద్రత కల్పించాలని మనుషులంతా కలిసి కట్టుగా వుండేందుకు మత స్వేచ్ఛకు భంగం కలగకుండా చూడాలని ప్రభుత్వాలను కోరారు. అదే విధంగా బుడగజంగం జిల్లా నాయకులు డి.శ్రీరాములు, దూపం రాజు మాట్లాడుతూ కృపా కాలనీలో చర్చి వుండటం బుడగజంగం కాలనీ ప్రజలకు ఎంతో మేలని, సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాస్టర్ మహేష్ చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పి.రవితేజ, శాంతిరాజు, నరసయ్య, సరళ, సుగుణమ్మ, రమణమ్మ, రోజా పాల్గొన్నారు

# మోడీ ప్రభుత్వం విధానాలను ప్రతిఘటిద్దాం

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రఘు



**పెండ్లిమర్రి మేజర్ న్యూస్** గ్రామీణ పేదల వలసలు నివారించడానికి తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నది కాబట్టి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం జూలై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జిల్లాలోని వ్యవసాయ కార్మికులందరూ పాల్గొనాలని. జిల్లా అధ్యక్షులు రఘు గురువారం ఉదయం ((వ్యవసాయ కార్మిక సంఘం)) పెండ్లిమర్రి మండలంలో కరపత్రాలు విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పనికి వెళ్లే వారికి మంచినీళ్లు పనిముట్లు సమ్మర్ అలవెన్సు మజ్జిగ ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు 5 కిలోమీటర్లు దాటితే రాను పోను ఆటో చార్జీలు ప్రతివారం ప్లేస్ స్లిప్పులు బట్వాడా ఇచ్చేవారు ఇప్పుడు ఇవన్నీ తీసేశారు అడిగితే ప్రతిదానికి పై నుండి నిధులు రావడంలేదని అధికారులు చెబుతున్నారు. పని ప్రదేశాల్లో ఆన్లైన్ మస్టర్ వేయాలి. దేశ ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలన్న ఉపాధి చట్టాన్ని విస్తరించాలని ఏడాదికి రెండు లక్షల కోట్లు కేటాయించాలి ఏడాదికి 200 రోజులు పనులు కల్పించాలి రోజుకు ఈ 600 ఇవ్వాలని ప్రమాదంలో చనిపోయిన వారికి ఐదు లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు భూ పంపిణీ అమలు చేయాలి గత 11 సంవత్సరాల నుంచి భూ పంపిణీ నోచుకోవడం లేదు గ్రామీణ పేదలు భూ పంపిణీ అమలు చేయాలని భూ కబ్జాదారుల భూములను స్వాధీనం చేసుకోవాలని సాగులో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలని ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శ్రీనివాసులు వెంకట సుబ్బమ్మ,, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు..

# అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాధ వృద్ధుడికి అంత్యక్రియలు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని తిప్పలూరు గ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో బోచారి సుందర్రావు మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే జమ్మలమడుగు పట్టణంలోని గత కొద్ది కాలంగా రోడ్డుమీద అనాధగా ఎండా,గాలి వానకు బిక్షటన చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ బోచారి సుందర్రావు (72) అనే వృద్ధుడు ఉండడం గమనించిన జమ్మల మడుగు మున్సిపల్ కమిషనర్ సచివాలయ కానిస్టేబుల్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే వారు ఎద్దుల పెద్ద శేషమ్మ ఆశ్రమ నిర్వాహకుడు నాగేంద్రకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వటం జరిగింది. అనంతరం. ఆయన అక్కడికి వెళ్లి ఆశ్రమానికి తీసుకురావడం జరిగింది. మరుసటి రోజు సాయంత్రం అనారోగ్యంతో ఆయన మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్.విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తు న్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎద్దుల ఆదిశేషయ్య సురేంద్ర , కన్నయ్య, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

# బిటెక్ సెకండ్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో ఎస్ఆర్ఐటి విద్యార్థుల ప్రతిభ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జేఎన్టీయూ అనంతపురం వారు ఏప్రిల్/మే 2025 లో మూడవ సంవత్సరం బిటెక్ సెకండ్ సెమిస్టర్ వారికి నిర్వహించిన పరీక్షా ఫలితాలలో చక్కని ఫలితాలతో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ రవి తెలిపారు. ఈ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు సివిల్ బ్రాంచ్ నందు పి.శుభా అఖిల్ 86.24, కె.కావ్య 84.62, ఎం.ఎస్. మహమ్మద్ అనీఫ్ 83.12, ఈఈఈ నందు ఎన్. దేవిశ్రీ 89.68, యు. జ్యోతి స్వరూప 86.45, సి. భాగ్యలక్ష్మి 86.24, ఈసిఈ నందు ఎన్. శాలిని మరియు జె. దివ్య 86.67, ఏ. తేజున్నిస 86.02, జి.లక్ష్మి 85.59, సిఎస్ఈ లో కె. వెంకట సాయి జయంత్ 89.18, కె. మహమ్మద్ జాఫర్ 88.63, సి. త్రిపురాంబిక 88.36 శాతం మార్కులు సాధించి కళాశాల ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలను దక్కించుకున్నారని వివరించారు. ఈ సందర్భంగా పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ ఓ డి లు మరియు అధ్యాపకులు అభినందించారు.

# తరగతులు నిర్వహించకుండానే బి.ఎడ్, లా పరీక్షలా?

## ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో తరగతులు నిర్వహణ లేకుండానే, ప్రస్తుతం జరిగే బి.ఎడ్, లా పరీక్షలను బాగా నిర్వహిస్తున్నామని వైవియు రిజిస్ట్రార్ పద్మా , అధికారులు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షణ చేస్తుండడం హాస్యాస్పదంగా ఉందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ అన్నారు. గురువారం ఆర్ ఎస్ ఎఫ్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ వైవియు పరిధి లోని బి. ఎడ్,లా కళాశాలలు ఏ ఒక్కటి కూడా అధ్యాపకులు లేకుండా, లైబ్రరీ లు లేకుండా, బి. ఎడ్ ల్యాబ్ లు, తరగతి గదులు లేకుండా, అసలు కొన్ని బి. ఎడ్ కళాశాలకు అయితే బిల్డింగ్ లు కూడా వుండవు, ఇక కొన్ని కళాశాలలైతే యూనివర్సిటీ రికార్డు ల్లో మాత్రమే బి. ఎడ్ కళాశాల పేర్లు ఉంటాయి, కనీసం కాలేజీల పేర్లు గల బోర్డులు కూడా ఉండవన్నారు....కానీ ఆయా బి. ఎడ్ కళాశాలలు ఏదొక రూముల్లో రికార్డులు పెట్టుకొని, అడ్మిషన్స్ సమయంలో విద్యార్థుల సర్టిఫికెట్స్ పెట్టుకొని వారితో భారీ ఫీజులు వసూల్ చేసుకొని పరీక్షల సమయంలో మాత్రమే వైవియు అధికారులతో మిలాకత్ అయ్యి హాల్ టికెట్స్ జారీ చేసుకొని విద్యార్థులకు పరీక్షలను అనుమతిస్తున్నారు... అదే విధంగా బసవతారక లా కళాశాల, బసిరెడ్డి లా కళాశాలలలో కూడా అధ్యాపకులు వుండరు, తరగతులు నిర్వహించరు, కానీ అడ్మిషన్స సమయం లో లా విధార్థులతో భారీగా ఫీజుల దోపిడీ చేస్తున్నారన్నారు.. ఇవన్నీ వైవియు అధికారులకు కనపడవా అని వారు ప్రశ్నించారు.. తరగతులే నిర్వహించని కళాశాల విద్యార్థులను ఎలా పరీక్షలకు అనుమతిస్తారు, ఇంకా దారుణ్ణంగా పరీక్షలను వర్సిటీ రిజిస్ట్రార్ పద్మ గారు కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ కృష్ణారావు గారు దగ్గరుండి ఎలా నిర్వహిస్తారాని ప్రశ్నించారు... వీటి పై ఆర్ ఎస్ ఎఫ్ ఆందోళన చేస్తున్నట్లు ప్రకటించారు.....ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ నాయకులు సిద్ధిక్, సల్మాన్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు పోలక శ్యాం సుందర్ రెడ్డి అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డైరీలు, పాఠశాలకు ఫర్నిచర్ పూర్వ విద్యార్థుల వితరణ




**సింహాద్రిపురం మేజర్ న్యూస్** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలకు అవసరం అయిన ఫర్నిచర్ మరియు విద్యార్థులకు అవసరం అయిన డైరీలు వితరణ గా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు అరుణ కుమారికి అందజేశారు. తమని ఉన్నత స్థానాలకి చేర్చిన పాఠశాలకు పూర్వ విద్యార్థులు ఈవిధంగా రుణం తీర్చుకోవడం పై పాఠశాల యాజమాన్యం ,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

## ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** మండలంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి కృషి చేస్తున్నట్లు కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 6న జరిగే మెగా జాబ్ మేళా ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని, అందుకు కొప్పర్తిలోని ఏఐల్ డిక్సన్ సంస్థ ప్రతినిధులతో బిటెక్ రవి చర్చించి ఈ అవకాశాన్ని కల్పించారన్నారు. శ్రీ వీరాంజనేయ సర్వీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఇంటర్వ్యూ కొనసాగుతుందని తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన వారికి వేంపల్లె నుంచి ఉచిత బస్సు, భోజనం, వైద్య సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 7207088646, 9030008941 నెంబర్ లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి ప్రచారంలో వైసిపి శ్రేణులు భాగస్వామ్యం కావాలి

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు నేడు నిర్వహిస్తున్న చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ అనే కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ శ్రేణులు భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైయస్ఆర్ జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొం టారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ శ్రేణులందరూ తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# పూర్వ ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించాలి : ఎస్టియు డిమాండ్

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అంగన్వాడీలు లేని గ్రామాలలో 3 సంవత్సరాలు నిండిన పిల్లలు ప్రైవేట్ పాఠశాలలోని పూర్వ ప్రాథమిక పాఠశాల లకు వెళ్లిపోతున్నారు. అందువల్ల మనప్రభుత్వ పాఠశాలలో “1” వ తరగతి కి అడ్మిషన్స్ తక్కువగా నమోదు అవుతున్నాయి. అందువల్ల అంగన్వాడీ సెంటర్‌లు లేని గ్రామాలలోనూ, మోడల్ ప్రైమరీ పాఠశాల లోనూ నర్సరీ, ఎల్ కే జి (పి పి 1) యూకేజీ (పి పి 2) లను కలిగిన పూర్వ ప్రాథమిక పాఠశాలలకు అనుమతులు మంజూరు చేసి, వెంటనే పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాలని ఎస్టియు పోరుమామిళ్ల మండల శాఖ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుం దని మండల ప్రధాన కార్యదర్శి జయ రామిరెడ్డి తెలిపారు.



# రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి : ట్రాఫిక్ సిఐ జావీద్



**కడప క్రైమ్ - మేజర్ న్యూస్** జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో స్కూల్, కాలేజీల విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని గాంధీనగర్ మునిసిపల్ హైస్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కాలేజి విద్యార్థులకు కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావెద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావెద్ వివరించారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మహిళలు ద్విచక్ర వాహనం పై వెళ్ళేటపుడు డ్రెస్ చున్నీ, చీర కొంగు ప్రమాదవశాత్తు వీల్ లో చిక్కుకుని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని ట్రాఫిక్ సి.ఐ జావేద్ తెలిపారు. డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనో వేదన లాంటి దుస్థితి ఎవ్వరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు కృషి చేయాలని కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావేద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని, రోడ్డు భద్రత కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయ నిధి

## ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



**కడప రూరల్ మేజర్ న్యూస్:** ఆర్థిక సమస్యలతో ఉన్న పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి,ఆర్థిక భరోసా అని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లో ఆమె నివాసంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ, 29,39,205 విలువైన 27 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసు రెడ్డి చెక్కులను అందించారు. పేదలకు ఆర్థిక భరోసాగా నిలి చేలా కూటమి ప్రభుత్వం ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగిస్తుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యం గా ముందుకు సాగుతుందని వారు చెప్పారు.

# సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమం

**పులివెందుల మేజర్ న్యూస్** సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంలో భాగంగా పులివెందుల మున్సిపాలిటీ నగరిగుట్టలోని శ్రీరాముడి గుడి దగ్గర నుంచి చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో బీటెక్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం, నియోజకవర్గంలో గత ఏడాదిగా చేస్తున్న అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు బీటెక్ రవి వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను అందించారు. ప్రజలు వివరించిన స్థానిక సమస్యలను త్వరగతిన పరిష్కరించాలని అధికారులకు బీటెక్ రవి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హాజ్



కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, నల్లగారి భాస్కర్ రెడ్డి, కాసిం, ఎన్డీఏ కూటమి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, కేఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డు నందు "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటి ప్రచార కార్యక్రమం టిడిపి నాయకులు మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు 33వ వార్డు లో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా, ప్రాంతంలో ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబిబుల్లా, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి, స్థానిక 33 వార్డు కౌన్సిలర్, కౌన్సిలర్లు పోసా వరలక్ష్మి, మురళీధర్ రెడ్డి, గౌస్, జిలాన్, మునీర్, కమాల్ బాషా, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# దువ్వూరు మండలంలో కొలువుదీరిన పీర్లు

## గ్రామాలలో ప్రారంభమైన మొహరం వేడుకలు



**దువ్వూరు,మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలంలో పలు గ్రామాలలో కొలువు దీరిన పీర్లు.ప్రతి ఏటా గ్రామాలలో మొహరం పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఇప్పటికే పీర్ల చావడీలల్లో కొలువైన పీర్లకు ఈ వారం రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మొహరం పండుగ అనంతరం పీర్లను శుభ్రపరిచి ప్రత్యేకమైన చెక్క పెట్టెలలో భద్రపరుస్తారు. మొహరం రోజులు ప్రారంభం కావడంతో పెట్టెలల్లో భద్రపరిచిన పీర్లను ప్రత్యేక అలంకరణలో పీర్ల చావడీలల్లో కోలువు తీరాయి. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా గ్రామాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పీర్ల ఊరేగింపులలో పాల్గొంటారు. మండల కేంద్రమైన దువ్వూరుతో పాటు, మండలంలోని గుడిపాడు, చిన్నసింగనపల్లె, పెద్ద సింగన పల్లె,యర్రబల్లె, పెద్ద భాకరా పురం గ్రామలలో మొహరం సందడి మొదలైంది. పీర్ల చావడీల వద్ద అగ్గిగుండాలు ఏర్పాటు చేసి ప్రతిరోజు సాయంత్రం మలిదా,చక్కెర, లడ్డులతో సదింపులు చేసి ముక్కులు తీర్చుకుంటారు. ఆయా గ్రామలల్లో వెలసి ఉన్న పీర్లు అత్యంత ప్రసిద్ధిగాంచింది. ఈ గ్రామలలో చిన్న సర్కస్, విడిదినం, పెద్ద సర్కస్ మొహరం పండుగను జరుపుకుంటారు. పీర్ల ఊరేగింపు అనంతరం ఈ పీర్లను కుందూ నదిలో, బోరు బావుల దగ్గర, శుభ్రపరిచి మళ్లీ ప్రత్యేక పెట్టెలో భద్రపరుస్తారు. పలు గ్రామాలలోపీర్ల పండగ ప్రారంభమైంది. బంగారు పీరు, పెద్ద పీరయ్య, లాలు స్వామి, బాబా ఫక్రుద్దీన్ స్వామి, చిన్న పీరయ్య, బాదుల్లాసామీ పీర్లును భక్తులు భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. మండల కేంద్రమైన దువ్వూరులో, గుడిపాడులో చిన్నసర్కస్ సందర్భంగా పేర్లను పుర వీధులలో ఊరేగించారు. గ్రామంలో మండలంలో ఆయా గ్రామాల పెద్దలు నిర్ణయిం చిన తేదీలలో పీర్ల పండుగలు జరుపుకుంటారని గ్రామ పెద్దలు తెలుపుతున్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు రెండవ రోజు కార్యక్రమం

**బద్వేల్ మేజర్ న్యూస్..** మున్సిపాలిటీ పరిధిలోని18 వ వార్డు సుందరయ్య కాలనీ, త్యాగరాజ్యా కాలనీలలో బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితిష్ రెడ్డి గురువారం పర్యటించారు. వార్డులోనిఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించుకుంటూ అందించబోయే పథకాల గురించి చెబుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను వివరించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక ఇబ్బందులు ఉన్న అభివృద్ధి సంక్షేమం దిశగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చంద్రబాబు గారు అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి



కృషిచేసే చంద్రబాబుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి అసెంబ్లీ అభ్యర్థి బొజ్జ రోసన్న బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, సింగ సాని బుజ్జి, జహంగీర్ భాష,రైస్ మిల్ ప్రసాద్, మస్తాన్ బాబు,జీవీ సుబ్బారెడ్డి, యానాద రెడ్డి, మిత్తి కాయల రమణ, లకిడి విజయ్, శివయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జీవితానికి చైతన్య దీపిక భగవద్గీత

## టీటీడీ ప్రచారకర్త సివి సుబ్బారెడ్డి

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్** జీవితానికి చైతన్య దీపిక భగవద్గీత అని, భగవద్గీత విజ్ఞాన భాండాగారమని టీటీడీ ప్రచార కర్త సి.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కడప వారి ఆధ్వర్యంలో బ్రహ్మంగారిమఠం, పాతూరు వీధిలోని రామాలయం నందు జరుగుతున్నటువంటి ధార్మిక కార్యక్రమంలో భాగంగా గురువారం భగవద్గీత అనే అంశంపై ఆయన ప్రసంగించారు.అనంతరం ఆయన ప్రసంగిస్తూ సకల మానవ శ్రేయస్సు కోరే గ్రంథం భగవద్గీత అని,విజ్ఞానాభివృద్ధి, మానవీయత అలవడుతుందని ఆయన పేర్కొన్నారు.నేటి యువతకు కార్యోన్ముఖులను తయారుచేస్తుంది భగవద్గీత అని తెలియజేశారు. కార్యక్రమం ప్రోగ్రాం అసిస్టెంట్



టి.గోపిబాబు పర్యవేక్షణలో జరిగింది.ఈ కార్యక్రమానికి పాతూరు గ్రామస్తులు,భక్తులు హాజరయ్యారు.

# ఆక్రమిత ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీన పరుచుకోవాలి అంటూ మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం..!

### సిపిఐ ఎమ్మెల్ లిబరేషన్ పార్టీ నాయకులు ..
### ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకోవాలి తాసిల్దార్‌కు వినతి పత్రం
### ప్రభుత్వ సెలవు దినాలను టార్గెట్ చేసుకొని నిర్మాణాలు చేపడుతున్న కబ్జాదారులు

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** గోపవరం మండలం లోని మలకల వారి పల్లి పంచాయతీ సర్వే నెంబర్ 891.892/1.892/3 .812 లో ఉన్న ఆక్రమిత స్థలాలను స్వాధీనం చేసుకొని అక్రమ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేయాలని గురువారం నాడు గోపవరం మండలం రెవిన్యూ అధికారి త్రిబువన్ రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లిబరేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ లిపరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, గోపవరం మండలం లోని పరిధిలో గత ప్రభుత్వంలో వేలాది ఎకరాల అక్రమాలు జరిగాయని ఆ విషయమై భారత కమ్యూనిస్టు పార్టీ ఎమ్ ఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో అనేకమార్లు వినతి పత్రాల రూపంలో మరియు పత్రికా ముఖంగా కడప జిల్లా కలెక్టర్ గారికి ఆర్డిఓ గారికి సంబంధిత నియోజకవర్గంలోని తాసిల్దార్ గారికి వివరాలతో కూడిన సమాచారం ఇవ్వడం జరిగిందని, కానీ నేటికీ ఏ ఒక్క చట్టపరమైన చర్య తీసుకున్న సందర్భాలు లేవని, కానీ పత్రికలు మీడియా వస్తే మాత్రం మేము ఎక్కడ భూకబ్జాలకు తావు ఇవ్వం అంటూ నామమాత్రపు ప్రగల్భాలు పలుకుతూ, నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి పేరు చెప్పి మీరు అక్కడికి వెళ్ళండి వారి చేత ఒక ఫోన్ కాల్ చేయించండి, లేకపోతే మేము చూసి చూడనట్టు వ్యవహరిస్తాం మీరు ఈ లోపు హైకోర్టుకు వెళ్ళండి స్టే తెచ్చుకోండి అంటూ కబ్జాదారులకు రెవెన్యూ సిబ్బంది సూచనలు సలహాలు ఇస్తున్నారని బద్వేల్ నియోజకవర్గం లోని ప్రజల్లో విపరీతమైన చర్చ జరుగుతున్నదని దీనికి సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అదే రకంగా గోపవరం మండలం మడకలవారిపల్లి



పంచాయతీ శివాలయం పక్కన మరియు ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 891,892/1,892/3,812లలో దేవాదాయ శాఖ మరియు రెవెన్యూ భూములలో ఉన్న సరిహద్దు రాళ్ళను మరియు బోర్డులను తొలగించి కులం పేరుతో మతం పేరుతో కోట్లాది రూపాయలు విలువైన స్థలాన్ని ఆక్రమించి సెలవు దినాలలో నిర్మాణాలు చేపడుతుంటే ఇంత పెద్ద సచివాలయ రెవెన్యూ వ్యవస్థ ఏం చేస్తుందని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్య నియోజకవర్గ నాయకులు రామరాజు, కే బాబు, విద్యార్థి సంఘం, జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్ ఏరియా నాయకులు శంకర్ బన్నీ పార్టీ నాయకులు జైపాల్ చంద్రపాల్ పాండు చెన్నయ్య గంటా భాష తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కడప ప్రొద్దుటూరు ఎంఈఓలను సస్పెండ్ చేయాలని కోరుతూ పిడియస్‌యు ఆధ్వర్యంలో నిరసన

### జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్‌కు వినతి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారిణి ఎంఈఓ సావిత్రి, కడప మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గంగి రెడ్డిలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం పిడియస్‌యు ఆధ్వర్యంలోజిల్లా విద్యాశాఖధికారి డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డిఇఓ శంషుద్దీన్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రి, కడప ఎంఈఓ గంగిరెడ్డిలు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారిపోయారని అందుకే ప్రొద్దుటూరు పట్టణం కడప నగరంలో ప్లే స్కూల్స్ అనుమతి లేకపోయినప్పటికీ అనధికారికంగా అనుమతులు మంజూరు చేస్తూ ప్రతినెల మామూలు తీసుకుంటున్నారని, కొత్తగా కార్పొరేట్, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలల అనుమతి విషయంలో లక్షలాది రూపాయలు తీసుకొని కనీస సౌకర్యాలు లేకుండా యాజమాన్యాల దగ్గర లక్షల రూపాయలు తీసుకొని వాళ్లకు మంజూరు చేశారన్నారు, మరో వైపు ఫీజుల దోపిడీకి గురి చేస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలు ఏ రోజు కూడా ఆకస్మిక తనిఖీ చేసిన దాఖలు లేవన్నారు.ఏదైనా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల విషయంలో ఎంఈఓలకు ఫిర్యాదు చేస్తే వారికి అన్ని సౌకర్యాలు ఉన్నట్లు తెలుపుతున్నారని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం వాళ్లు కృషి చేయడం లేదని అందుకు నిదర్శనమే ఇటీవల ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ లో లక్షలాది రూపాయలు



తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా ప్రిఫరెన్షియల్ కేటగిరిలో కేటాయించాల్సిన స్థానాల కంటే అధికంగా కేటాయించడం వల్ల జనరల్ కేటగిరి లో ఉన్న ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. పాఠశాల విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్ స్పందించకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు ఈ అంశాలన్నీ విచారణ జరిపి ప్రొద్దుటూరు, కడప ఎంఈఓ సావిత్రి,గంగిరెడ్డిలను సస్పెండ్ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నాయకుడు మహేష్,పిడియస్ యు నగర నాయకులు కార్తీక్,యశ్వంత్, జోసెఫ్ ఆకాష్ కుమార్, అబూబకర్ సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగువపల్లి గ్రామంలో రెండవ రోజుకు చేరుకున్న భాగవత సప్తాహం

**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని ఎగువపల్లి గ్రామంలో భాగవత సప్తాహం నిర్వహించారు. జులై 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఎగువపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఈ భాగవత సప్తాహం నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే బుధవారం రెండవ రోజు చేరుకున్నది. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ భాగవత సప్తాహం కొనసాగుతుందని వారు తెలిపారు.ఎగువపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఈ భాగవత సప్తాహం మా గ్రామంలో జరిపిస్తుంటాము ఈ భాగవత సప్తాహం చదివించడం వల్ల గ్రామంలో పాడిపంటలతో వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి గ్రామంలో ఆయురారోగ్యవంతులుగా కలుగుతాయని మా గ్రామ ప్రజల నమ్మకం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొని చుట్టుపక్కల గ్రామాల నుండి పొరుగు జిల్లాల నుండి ఈ భాగవత సప్తాహ పండితులు వచ్చి ఇక్కడ భాగవత సప్తాహం వినుటకు చదువుటకు వస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమమును జయప్రదం



చేయాలని శ్రీ వాసుదేవుని కృపకు పాత్రులు కావాలని ఓం నమో భగవతే వాసుదేవాయ నమః

# శక్తి యాప్ పైన విద్యార్థులకు అవగాహన

### ఎస్సై సుబ్బారావు



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** శక్తి యాప్ మహిళలకు వరం లాంటిదని అర్బన్ సబ్ - ఇన్స్పెక్టర్ సుబ్బారావు తెలిపారు, కావునా ప్రతి విద్యార్థి, మహిళా ప్రతి ఒక్కరి చేతిలో ఉన్న ఫోన్‌లో శక్తి యాప్ తప్పని సరిగా ఇన్స్టాల్ చేసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పి ఈ. జి. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మైదుకూరు పోలీస్ ల ఆధ్వర్యంలో గురువారం శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని ఎస్సై సుబ్బారావు సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ మహిళా చేతిలో పసుపత్రాస్త్రం శక్తి యాప్ అని మనం ఎక్కడున్నా ఎక్కడికి వెళ్తున్న ఏదైనా ప్రమాదమని అనిపిస్తే రక్షణ కొరకు యాప్ అప్లికేషన్ పై క్లిక్ చేస్తే చాలని, వెంటనే పోలీస్ రక్షణ అందుబాటులో ఉంటుందని భద్రతతో కూడిన ప్రయాణానికి భరోసా అందుబాటులోకి రాష్ట్ర పోలీసులు తీసుకురావడం జరిగిందని దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమంలో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 112, రహదారి భద్రత, సోషల్ మీడియా సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఫోన్ ఊపినా పోలీసులు వస్తారు.. ఎస్వోఎస్,మీటఅత్యవసరపరిస్థితులు, ఆపదలో చిక్కుకున్న మహిళలు ఈ యాప్ ఓపెన్ చేసి అందులోని ఎస్వోఎస్ ఆప్షన్పై నొక్కితే, వెంటనే 10 సెకన్ల నిడివిగల వీడియో, ఆడియో ఆటోమేటిక్గా గా రికార్డై ఘటనా స్థలం లొకేషన్తో సహా పోలీసు కంట్రోల్ రూమ్కు సమాచారం చేరిపోతుందని బాధితురాలు ఏ పరిస్థితుల్లో ఉన్నారో పోలీసులకు అర్థమవుతుందని. నిమిషాల వ్యవధిలో వారు ఘటనా స్థలానికి వచ్చి రక్షిస్తారు. యాప్ సెట్టింగ్స్ లోని 'హ్యాండ్ గెస్చర్' అనే ఆప్షన్ ఆన్ చేసి పెట్టుకుంటే, ఎస్వోఎస్ మీట నొక్కలేని పరిస్థితుల్లో ఉన్నా సరే, ఫోన్ అటూఇటూ గట్టిగా ఊపినా (షేక్ ట్రిగ్గర్) పోలీసు కంట్రోల్ రూము సమాచారం అందు తుంది. మహిళలు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఆటోలు, క్యాబ్లు లేదా ఇతర వాహనాల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో సురక్షిత ప్రయాణం కోసం యాప్లోని 'సేఫ్ ట్రావెల్' ఆప్షన్ ను ఎంపిక చేసుకోవాలి. అందులో 'న్యూ ట్రాక్ రిక్వెస్ట్'లోకి వెళ్లి ఆమె బయల్దేరిన ప్రాంతం, గమ్యస్థా నం వివరాలు, వెళ్తున్న వాహనం నంబరు తదితరాలు నమోదు చేయాలి. వాహనాన్ని, ఆ మార్గాన్ని పోలీసు కంట్రోల్ రూం నుంచి గమనిస్తారు. వాహనం నిర్దేశిత మార్గంలో వెళ్తుందో లేదో పర్యవేక్షిస్తారు. వేరే మార్గంలో వెళ్తుంటే, వెంటనే స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, ఆమెను కాపాడ తారు.

**పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండానే ఫిర్యాదు.. గివ్ ఏ కంప్లైంట్**

మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుస్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఈ యాప్ ద్వారా పోలీసులకు ఫిరా చేయొచ్చు. 'గివ్ ఏ కంప్లైంట్' విభాగంలోకి వెళ్లి, జిల్లా, పోలీసుస్టేషన్ ను ఎంపిక చేసుకోవాలి. ఏ అంశంపై ఫిర్యాదు చేస్తున్నారో పేర్కొని, మీ వివరాలు నమోదు చేయాలి. కాగితంపై రాసిన లేదా టైప్ చేసిన ఫిర్యాదు ప్రతిని అప్లోడ్ చేయాలి. దాన్ని పరిశీలించి, పోలీసులు మిమ్మల్ని సంప్రదిస్తారు. వేధింపులు, గృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, ఈవ్ టీజింగ్, పరువు హత్య, యాసిడ్ దాడులు, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు, అపహరణలు, సైబర్ బుల్లీయింగ్, ఫొటో మార్ఫింగ్ తదితర నేరాలపై ఫిర్యాదు చేయొచ్చు.

కుటుంబ కౌన్సెలింగ్ పొందొచ్చు

గృహహింస, కుటుంబ తగాదాలు, మద్యం మత్తులో భర్త వేధింపులు తదితర నేరాలపై ఫ్యామిలీ కౌన్సెలింగ్ తీసుకునేందుకు ఈ యాప్ ద్వారా కోరవచ్చు. చిన్నారులు అదృశ్యమైతే, ఆచూకీ కనుగొనేందుకు.. వారి పేరు, వయసు, చివరిసారిగా చూసిన లొకేషన్, ఫొటో తదితర వివరాలు అప్లోడ్ చేస్తే పోలీసులు స్పందించి చర్యలు తీసుకుంటారు. ఈ యాప్ ను నేరుగా డయల్100, డయల్112 కాల్ చేయొచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో కలసపాడు ఏఎస్ఐ జె.నాగయ్య, మైదుకూరు హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ గురువిరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.